# Follow up on the Video Conference of SAARC Leaders on COVID-19

March 23, 2020

# COVID-19 పై SAARC నాయకుల వీడియో సమావేశం యొక్క అనుసరణ

మార్చి 23, 2020

1. ప్రధానమంత్రి చొరవతో, COVID-19 ను ఎదుర్కోవటానికి SAARC నాయకుల వీడియో సమావేశం 2020 మార్చి 15న జరిగింది .COVID-19 మహమ్మారి వలన గతంలో లేని సవాలులతో కలిసి పోరాడటానికి SAARC ప్రాంతంలోని దేశాల భాగస్వామ్య సంకల్పాన్ని ఈ సమావేశం ప్రదర్శించింది.

2. అన్ని SAARC దేశాలలో క్రమంగా పెరుగుతోన్న COVID-19 కేసుల సంఖ్య, ఈ సవాలును పరిష్కరించడానికి మరియు దాని ప్రభావాన్ని తగ్గించడానికి అందరూ పూర్తి సంఘీభావంతో వ్యవహరించాల్సిన అవసరాన్ని మరింత బలపరుస్తుంది.

3. ప్రధానమంత్రి ప్రకటించినట్లుగా, తక్షణ చర్యల ఖర్చులను భరించడానికి భారతదేశం ముందస్తు 10 మిలియన్ డాలర్లతో COVID-19 అత్యవసర నిధిని సృష్టించింది. ఈ నిధి అమలు చేయబడి ఈ నిధి ద్వారా ఈ ప్రాంతంలోని ఆయా దేశాలలో అత్యవసర వైద్య సామాగ్రి మరియు పరికరాల అవసరాలు తీర్చబడుతున్నాయి. సహకార స్ఫూర్తితో, శ్రీలంక (5 మిలియన్ డాలర్లు), బంగ్లాదేశ్ (1.5 మిలియన్లు), నేపాల్ (1 మిలియన్), ఆఫ్ఘనిస్తాన్ (1 మిలియన్ డాలర్లు), మాల్దీవులు (200,000 డాలర్లు) మరియు భూటాన్ (100,000 డాలర్లు) సహకారం అందించడం ప్రోత్సాహకరంగా ఉంది. దీంతో COVID-19 అత్యవసర నిధిలోని మొత్తం 18.3 మిలియన్ డాలర్లకు చేరుకుంది. భాగస్వామ్య దేశాలలో కలిసి పనిచేయాలనే లోతైన ఉమ్మడి సంకల్ప భావనను ఇది నిజంగా ప్రతిబింబిస్తుంది.

4. SAARC విపత్తు నిర్వహణ కేంద్రం)ఎస్డిఎంసి(ఐయు- గాంధీనగర్, SAARC భాగస్వామ్య దేశాల ఉపయోగార్థమై COVID-19 కై ఒక వెబ్సైట్ను )http://www.Covid19-sdmc.Org/) ఏర్పాటు చేసిందిసైట్ అన్ని సభ్య ఈ వెబ్ . దేశాల చురుకైన భాగస్వామ్యంతో, ఈ ప్రాంతంలో COVID-19 కు సంబంధించి ఏర్పడుతున్న పరిస్థితులపై నమ్మకమైన సమాచారం మరియు కొత్తగా చోటు చేసుకున్న వార్తల వ్యాప్తి మరియు సభ్య దేశాలలో అనుసరిస్తున్న మేలైన పద్ధతులను పొందుపరుస్తుంది.

5. COVID-19 యొక్క వ్యాప్తిని ఎదుర్కోవడంలో ఇప్పటివరకు ఉన్న అనుభవాలను మరియు ప్రవేశ ద్వారాల వద్ద పరీక్షల కై పాటించవలసిన నిర్దిష్ట అధికారిక నియమాలతో సహా, వారి పరిచయాలను గుర్తించడం, దిగ్బంధం మరియు వేర్పాటు సదుపాయాలు మొదలైనవి పంచుకోవడానికి SAARC దేశాల వరిష్ఠ ఆరోగ్య నిపుణుల వీడియో సమావేశం 2020 మార్చి 26 న నిర్వహించాలని ప్రతిపాదించబడింది .ఈ సమావేశంలో ఆచరణాత్మక ఉమ్మడి చర్యలకై అత్యవసర ప్రతిస్పందన బృందాల కోసం ఆన్లైన్ శిక్షణ తరగతులు, అనుసంధానించబడిన రోగ నిఘా ద్వారము ఏర్పాటు (ఇంటిగ్రేటెడ్ డిసీజ్ సర్వైలెన్స్ పోర్టల్), ఉమ్మడి పరిశోధన వేదికను రూపొందించడం మరియు దక్షిణ ఆసియా ప్రాంతంలో అంటువ్యాధులను నియంత్రించడంలో పరిశోధనల సమన్వయం వంటివి కూడా చర్చించబడతాయి.

6. ఈ సంక్లిష్ట సమయాల్లో వనరులు, నైపుణ్యం, మేలైన పద్ధతులు మరియు సామర్థ్యాలను పంచుకోవడం ద్వారా SAARC ప్రాంతంలోని దేశాలు చేరువఅవడంలో చాలా దోహదపడుతుందని భారతదేశం యొక్క నమ్మకం.

**కొత్త ఢిల్లీ**
**మార్చి 23, 2020**

DISCLAIMER : This is an approximate translation. The original is available in English on MEA’s website and may be referred to as the official press release.